ప్రైవేటుకు ప్రభుత్వం గులామ్

- షైనింగ్ స్టార్స్ పేరుతో 90 శాతం ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులకు సత్కారాలు
- మొత్తం 175 మందిలో 19 మందే ప్రభుత్వ విద్యార్థులు
- జిల్లాలో 20 మండలాల్లో 10 మండలాల ప్రభుత్వ బడులకు మొండి చేయి
- మార్కులు సాధించినా అవార్డులకు ఎంపిక కాని సర్కారీ స్కూళ్ల విద్యార్థులు
- ప్రతిభ చూపిన పది, ఇంటర్ విద్యార్థులకు రూ.20 వేల నగదు పురస్కారాలు

సత్కారాలు పొందిన విద్యార్థులు (ఫైల్)

పదో తరగతి షైనింగ్ స్టార్స్ విద్యార్థులు	135
ప్రభుత్వ బడులకు చెందిన విద్యార్థులు	18
ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు	117
ఇంటర్మీడియెట్ షైనింగ్ స్టార్స్ విద్యార్థులు	40
ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు	1
ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులు	39

వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ఎన్టీఆర్ జిల్లాలో షైనింగ్ స్టార్స్ పేరుతో పది, ఇంటర్మీడియెట్ విద్యార్థులకు అందించిన పురస్కారాలు ఈవిషయాన్ని రుజువు చేస్తున్నాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్ సీపీ ప్రభుత్వం తన ఐదేళ్ల పాలనలో అడుగడుగునా ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి అండగా నిలిచింది. సర్కారు బడుల్లో చదివే విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిరంతరం అనేక కార్యక్రమాలను అమలు చేసింది. కానీ ప్రస్తుత కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన పట్టి నుంచి తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న విధానాలు పూర్తిగా కార్పొరేట్ సంస్థలను ప్రోత్సహించేవిగా ఉన్నాయని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి.

జిల్లాలో 175 మందికి షైనింగ్ స్టార్స్ సత్కారాలు

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పదో తరగతి, ఇంటర్మీడియెట్ కోర్సుల్లో అత్యధికంగా మార్కులు సాధించిన విద్యార్థులకు జిల్లా స్థాయిలో షైనింగ్ స్టార్స్ పేరుతో పురస్కారాలను అందించాలని నిర్ణయించింది. అందులో భాగంగా మండలాల్లో కులాల ప్రాతిపదికన విద్యార్థులను ఎంపిక చేసింది. ఎంపికైన విద్యార్థులకు రూ.20 వేల చొప్పున నగదు పురస్కారాన్ని సైతం అందించాలని నిర్ణయించింది. పదో తరగతికి సంబంధించి 135 మందిని, ఇంటర్మీడియెట్ కోర్సులకు చెందిన 40 మందిని ఈ అవార్డులకు ఎంపిక చేసి ప్రదానం చేశారు.

90 శాతం ప్రైవేట్ విద్యాసంస్థల విద్యార్థులే..

ప్రభుత్వం తానిచ్చే పురస్కారాలు, అవార్డులు తొలుత ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇవ్వటం పరిపాటి. పేద, మధ్య తరగతి అత్యధికంగా చదువుకునే ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రోత్సహించటం ద్వారా మరింతమంది ఆ విధమైన స్ఫూర్తిని అందిపుచ్చుకుంటారు. మరిన్ని విజయాలను సాధించేందుకు అది ఆదర్శంగా నిలుస్తుంది. కానీ జిల్లాలో సోమవారం అందించిన అవార్డులు దాదాపుగా 90 శాతం ప్రైవేట్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులకే అందించింది. ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు అత్యధికంగా మార్కులు సాధించినా ప్రైవేట్ విద్యార్థులకు అవార్డులు ఇవ్వటం ఏమిటని విద్యారంగ ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు.

10 మండలాల ప్రభుత్వ బడులకు మొండి చేయి..

జిల్లాలో 20 మండలాలకు చెందిన విద్యార్థులను విద్యాశాఖ కులాల ప్రాతిపదికన ఎంపిక చేసింది. అందులో భాగంగా కేవలం పది మండలాల్లో ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులను మాత్రమే అందులో ఎంపిక చేయటం వివాదాస్పదమవుతోంది. 10 మండలాలకు చెందిన ఎయిడెడ్ విద్యాసంస్థల నుంచి ఒక్క విద్యార్థి మినహా ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులెవరికీ ఈ పురస్కారాల్లో అవకాశం లభించలేదు. మిగిలిన 10 మండలాల్లో ఒకరు ఇద్దరు చొప్పున మాత్రమే ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు ఉన్నారు. మిగిలిన మండలాలకు చెందిన విద్యార్థుల కన్నా అత్యధిక మార్కులు సాధించినా, ఆ మండలాల ప్రభుత్వ బడుల విద్యార్థులను దూరం పెట్టడంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. జిల్లాలో 135 మంది పదో తరగతి విద్యార్థులను ఎంపిక చేయగా అందులో 18 మంది మాత్రమే ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన వారు ఉన్నారు. మిగిలిన 117 మంది పూర్తిగా ప్రైవేట్ సంస్థలకు చెందిన విద్యార్థులే. ఇంటర్మీడియెట్‌కు సంబంధించి 40 మందిని ఎంపిక చేయగా అందులో కేవలం ఒక్కరంటే ఒక్కరు ప్రభుత్వ రంగ విద్యాసంస్థకు చెందిన వారు ఉన్నారు. మిగిలిన 39 మంది పూర్తిగా కార్పొరేట్ విద్యార్థులే.

విజయవాడలో ఒక్క ప్రభుత్వ విద్యార్థికీ ఛాన్స్ లేదు...

ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ పశ్చిమ, విజయవాడ తూర్పు, విజయవాడ ఉత్తరం, విజయవాడ అర్బన్, విజయవాడ రూరల్ మండలాలు చాలా ప్రధానమైనవి. విజయవాడ ఆ పరిసర ప్రాంతాల్లో నగరపాలక సంస్థ, ఎయిడెడ్ విద్యాసంస్థలు వంద వరకూ ఉన్నాయి. కానీ ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ అవార్డులకు కేవలం ఒక ఎయిడెడ్ సంస్థకు చెందిన ఒక బాలిక మినహా మిగిలిన ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి ఒక్క విద్యార్థిని కూడా విద్యాశాఖ ఎంపిక చేయలేదు. ఎయిడెడ్, నగరపాలక సంస్థ, ప్రభుత్వ విద్యాసంస్థలకు చెందిన కొంతమంది పదో తరగతి విద్యార్థులు అవార్డులు సాధించిన విద్యార్థుల కన్నా అత్యధిక మార్కులు సాధించిన వారు ఉన్నారు. వారందరికీ విద్యాశాఖ అమలు చేసిన నిర్ణయం తీవ్రమైన అన్యాయం చేసిందంటూ ఉపాధ్యాయులు సైతం విమర్శిస్తున్నారు.

క్లుప్తంగా

ఎస్సీ, ఎస్టీలపై దాడుల కేసుల విచారణలో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై దాడుల విషయంలో నమోదవుతున్న కేసుల విచారణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ఈ కేసుల్లో ఎఫ్ఐఆర్, చార్జ్‌షీట్ దాఖలులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలన్నారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. తొలుత గత సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై సమగ్రంగా సమీక్షించారు. సమావేశంలో కమిటీ సభ్యులు కె.కొండలరావు, టి.సాయిబాబా, ఎ.శ్రీదేవిలు ఎస్సీ, ఎస్టీలకు చేపడుతున్న కార్యక్రమాలు, విద్యార్థుల సంక్షేమం వంటి అంశాలను ప్రస్తావించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 78 ప్రభుత్వ వసతి గృహాల్లో ఏవైనా లోపాలు గుర్తిస్తే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. అధికారులు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కేసుల పురోగతిని వివరించారు. 2026 మార్చి 31 నాటికి 122 ట్రయల్ కేసులు పెండింగ్‌లో ఉండగా, అనంతరం జూన్ 20 వరకు మరో 18 కేసులు నమోదయ్యాయని తెలిపారు. వీటిలో ఒక కేసులో నిందితుడు దోషిగా తేలగా, రెండు కేసుల్లో నిర్దోషులుగా తీర్పు వెలువడిందన్నారు. మరో 35 కేసుల్లో సాక్షుల విచారణ పూర్తికాగా, ఐదు కేసులు ప్రస్తుతం ట్రయల్ దశలో ఉన్నాయని వివరించారు. అనంతరం మాన్యువల్ స్కావెంజింగ్ నిర్మూలనపై సమీక్షిస్తూ, జిల్లాలో ప్రస్తుతం మాన్యువల్ స్కావెంజర్లు లేరని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సీసీఆర్‌బీ ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాన్యువల్ స్కావెంజర్స్ కమిటీ సభ్యులు ఆనంద కీర్తి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పి.జ్యోతిలక్ష్మీదేవి, విజయవాడ ఆర్డీవో వెన్నెల శ్రీను, ఏసీపీలు సి.హెచ్. శ్రీనివాసరావు, పి.రామమోహన్‌రావు, ఉమామహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య కార్యక్రమాల్లో ప్రగతి సాధించాలి

ఎన్టీఆర్ జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రావణ్‌బాబు

లబ్బీపేట(విజయవాడతూర్పు): జిల్లాలో ఆరోగ్య కార్యక్రమాల అమలులో ప్రగతి సాధించాలని ఎన్టీఆర్ జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు అన్నారు. ఆయన జిల్లా పరిధిలోని పీహెచ్‌సీ వైద్యాధికారులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కార్యక్రమాల నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య కార్యక్రమాలను అంశాల వారీగా చర్చించి, అభివృద్ధి సూచికలో ముందుండాలన్నారు. అందుకు అనుగుణంగా అన్ని కార్యక్ర మాలను సమర్థంగా నిర్వహించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు. ఈ సమీక్షలో డెప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఇందుమతీదేవి, డీఐఓ డాక్టర్ శరత్ బాబు, డీపీఎంఓ డాక్టర్ నవీన్ పాల్గొన్నారు.

యూహెచ్‌సీలో తనిఖీలు

కృష్ణలంక(విజయవాడతూర్పు): నగరంలోని కృష్ణలంక, భ్రమరాంబపురంలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కృష్ణలంక-7ను గురువారం ఎన్టీఆర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం పరిసరాలు, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మూత్రశాలలు, వాటిలో నీటి సదుపాయం పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. పరిశుభ్రతపైన, కనీస వసతులపైన ప్రత్యేక దృష్టి పెట్టి అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. అనంతరం లాబొరేటరీలో పరీక్ష వివరాలను పరిశీలించి రిపోర్ట్‌లను తనిఖీ చేశారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. వైద్యం కోసం వచ్చిన రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి మందులను పరిశీలించారు.

4వ శతాబ్దపు విగ్రహాలను పరిరక్షించాలి

పురావస్తు పరిశోధకుడు ఈమని శివనాగిరెడ్డి

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): గుంటూరు జిల్లా, మంగళగిరి మండలం కాజ గ్రామంలోని పొలాల్లో బయల్పడిన 4వ శతాబ్దానికి చెందిన రెండు చిన్న వినాయక విగ్రహాల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతి సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. విజయవాడ మొగల్రాజపురంలోని కల్చరల్ సెంటర్‌లో ఆయన గురువారం విలేకరులతో మాట్లాడారు. కాజ గ్రామానికి చెందిన సింహాద్రి వెంకటరామారెడ్డి తన పొలాన్ని దున్నతుండగా రెండు చిన్న విగ్రహాలు లభించాయని తనకు సమాచారం ఇవ్వడంతో గురువారం వాటిని పరిశీలించానని చెప్పారు. మూడు నుంచి 5 సెంటీమీటర్ల పరిమాణం గల ఎర్ర ఇసుక రాతి (చింతామణి రాయి)తో చేసి రెండు విగ్రహాలతో పాటు ఎరుపు, నలుపు, గచ్చకాయ, గోధుమ రంగు మట్టి పాత్రల పెంకులు కూడా లభించాయని తెలిపారు. అవి 4వ శతాబ్దం (శాతవాహన, ఆనందగోత్రినుల కాలం) నాటివని శివనాగిరెడ్డి చెప్పారు. రెండు విగ్రహాల్లో రెండు చేతులు, దంతం, మోదకాలను ధరించి, తలపై కిరీటం లేకుండా ఏనుగు తల, తొండం, పెద్ద బొజ్జతో లలితాసనంలో వినాయకుడు కూర్చుని ఉన్నాడని వివరించారు. పల్నాడు జిల్లా చేజర్ల కపోతేశ్వర ఆలయంలో ఉన్న పాలరాతి వినాయక విగ్రహాన్ని పోలి ఈ రెండు విగ్రహాలు ఉన్నందున, ప్రతిమ లక్షణాన్ని బట్టి ఈ రెండు గణేశ ప్రతిమలు, సామాన్య శకం 4వ శతాబ్దిలో ఆంధ్రదేశాన్ని పాలించిన శాతవాహన, ఆనందగోత్రిన రాజుల కాలం నాటివని స్పష్టమైందని వివరించారు. ఎంతో చారిత్రక ప్రాధాన్యత గల ఈ విగ్రహాలను పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శివనాగిరెడ్డి కోరారు.

దుర్గమ్మ సన్నిధిలో కొబ్బరి చిప్పల టెండర్

- రూ.1.36 కోట్లకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు
- గతం కంటే 35 శాతం అధికం

టెండర్ ప్రక్రియలో ఆలయ అధికారులు, చైర్మన్

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గమ్మకు భక్తులు సమర్పించే కొబ్బరి చిప్పలను పోగు చేసుకునే హక్కు కోసం దేవస్థానం గురువారం టెండర్ పక్రియను నిర్వహించింది. విజయవాడకు చెందిన సంకబత్తుల నాగ వైష్ణవి బహిరంగ వేలం పక్రియ ద్వారా టెండర్‌కు రూ. 1.35 కోట్లకు దక్కించుకున్నారు. శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన మహా మండపం ఆరో అంతస్తులో టెండర్ పక్రియ జరిగింది. టెండర్ పక్రియను ఆలయ ఈవో శీనానాయక్, చైర్మన్ రాధాకృష్ణ, డీఈవో కిషోర్‌కుమార్‌లు పర్యవేక్షించారు. రూ.10 లక్షల ప్రథమ దరావత్తుగా టెండర్ పక్రియ ప్రారంభం కాగా, 5 గురు కాంట్రాక్టర్లు డిపాజిట్‌ను చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొన్నారు. దేవస్థానం పాటను రూ. 1.10 కోట్ల నుంచి ప్రారంభించింది. తొలుత కాంట్రాక్టర్లు ఎవరూ ముందుకు రాకపోవడంతో పాటను రూ. నాలుగు లక్షలు తగ్గించి రూ.1.06 కోట్ల నుంచి ప్రారంభించారు. విజయవాడకు చెందిన సంకబత్తుల నాగ వైష్ణవి, కాకినాడకు చెందిన పవన్ సూర్య ట్రేడర్స్, విజయవాడకే చెందిన వీఎల్‌డీ ట్రేడర్స్, కరిష్మా ఇంటీరియల్, సీఎస్ఆర్ ఎంటర్‌ప్రైజర్స్, నాగ వైష్ణవి ట్రేడర్ బహిరంగ వేలంలో పాల్గొన్నారు. పాటను కాంట్రాక్టర్లు పోటీ పడి పెంచుతూ చివరకు నాగ వైష్ణవి ట్రేడర్స్, నాగ వైష్ణవిల మధ్య పోటాపోటీగా సాగింది. చివరకు నాగ వైష్ణవి రూ. 1,36,50,000కు పాటను దక్కించుకున్నారు. ఇక సీల్డ్ టెండర్‌లో కాకినాడకు చెందిన పవన్‌సూర్య ట్రేడర్ రూ. 1,19,99, 989, సీఎస్ఆర్ ఎంటర్‌ప్రైజర్స్ రూ. 90 లక్షలకు దాఖలు చేశారు. ఇక ఈ టెండర్‌లో పవన్ సూర్య ట్రేడర్స్ రూ. 1.22 కోట్లకు దాఖలు చేయగా, మూడు పక్రియలలో బహిరంగ వేలం ద్వారా అత్యధిక మొత్తంలో టెండర్‌ను సంకబత్తుల నాగ వైష్ణవి దక్కించుకున్నట్లు అధికారులు ప్రకటించారు. టెండర్ ఏడాది కాలపరిమితికి జరిగిందని, రానున్న ఏడాది పది శాతం అదనంగా పాటతో డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. గత ఏడాది రూ. 1.01 కోట్లకు పలకగా, ఈ ఏడాది 34.56 శాతం అధికంగా టెండర్ పలకడం విశేషమని అధికారులు పేర్కొన్నారు. టెండర్ పక్రియను ఆలయ ఏఈవో ఎన్. రమేష్‌బాబు పర్యవేక్షించగా, ట్రస్ట్ బోర్డు సభ్యుల సమక్షంలో నిర్వహించారు.

తల్లిదండ్రులు లేరు.. ఇద్దరినీ పెంచుకుంటారా!

ఇంటి నుంచి అలిగి వెళ్లిన అన్నాచెల్లెలు ఆచూకీ లభ్యం

చిట్టినగర్(విజయవాడ పశ్చిమ): తరుచూ తల్లి తమను మందలిస్తోందని ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆ అన్నాచెల్లెలు.. గుంటూరు జిల్లా తాడేపల్లి మండం సీతానగరం చేరుకున్నారు.. బ్యారేజీ వద్ద చేపలు విక్రయిస్తున్న వారి వద్దకు వెళ్లి తమకు తల్లిదండ్రులు ఇద్దరు లేరని... మమల్ని పెంచుకుంటారా అని అడిగారు. దీంతో వారు ఆ చిన్నారులను అక్కున చేర్చుకున్నారు.. కొత్తపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గొల్లపాలెం గట్టు ప్రాంతానికి చెందిన అఖిల్, స్వేచ్ఛ అన్నాచెల్లెలు.. వీరిని తల్లి ప్రతి చిన్న విషయానికి మందలించడం, తిట్టడం, కోప్పడడం చేయడంతో మనస్తాపానికి గురై 21వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయారు. దీంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులైన రాజేశ్వరి, మహేష్‌లు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన కొత్తపేట సీఐ కొండలరావు పర్యవేక్షణలో ఐదు బృందాలను ఏర్పాటు చేశారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాల ఆధారంగా ఇద్దరు చిన్నారులు ప్రకాశం బ్యారేజీ వైపు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. గురువారం ఉదయం సీతానగరంలో చేపల విక్రయించే వారిని ఆరా తీయగా, తమ వద్దే ఉన్నట్లు పేర్కొని వారిని పోలీసులకు అప్పగించారు. సెక్టార్ ఎస్ఐ భారతి చిన్నారుల తల్లిదండ్రులను స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చి వారిని అప్పగించారు.

రైలు నుంచి జారి పడి వ్యక్తి మృతి

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): కదుతున్న రైలు నుంచి జారి పడి ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటనపై విజయవాడ ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్‌పీ) కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఉదయం విజయవాడ స్టేషన్ సమీపంలోని రైల్వే యార్డ్‌లో వ్యక్తి మృతిచెంది ఉండటాన్ని విధుల్లో ఉన్న సిబ్బంది గుర్తించారు. జీఆర్‌పీ పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

మృతుని వయస్సు సుమారు 40 సంవత్సరాలు ఉంటుందని, చేయి తెగిపోయి మృతదేహానికి కొద్ది దూరంలో పడి ఉండటాన్ని బట్టి కదులుతున్న రైలు నుంచి జారి పడిపోయి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు విజయవాడ జీఆర్‌పీ స్టేషన్‌లో సమాచారం అందించాల్సిందిగా వారు కోరారు.

ఏలూరు లాకుల కాలువలో మహిళ మృతదేహం

సత్యనారాయణపురం(విజయవాడసెంట్రల్): ఏలూరు లాకుల కాలువలో మహిళ మృతదేహాన్ని ఎస్ఎన్‌పురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం ఏలూరు కాలువలో గుర్తు తెలియని మహిళ మృతదేహం తేలియాడటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి వయస్సు సుమారు 60 నుంచి 65 సంవత్సరాలు ఉంటుందని, ఒంటిపై కాఫీ కలర్ జాకెట్, ఎరుపు రంగుపై చిన్న చిన్న తెలుపు డిజైన్ ఉన్న చీర, చేతికి కట్టి గాజులు ఉన్నాయని, మృతదేహం గుర్తుపట్టలేని విధంగా ఉందని తెలిపారు. ఇతర ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని తెలిపారు. మృతురాలి ఆచూకీ తెలిసి వారు ఎస్ఎన్‌పురం పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరారు.

ఇంద్రగిరిపై సారె సంబరం

దుర్గమ్మకు సారె సమర్పణకు తరలివస్తున్న భక్త బృందాలు

అమ్మవారికి సమర్పించిన సారెతో భక్తులు (ఇన్‌సెట్‌లో) ఉత్సవ మూర్తి

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఆషాఢ మాసోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సారెతో విచ్చేసిన భక్త బృందాలతో కొండపై పండుగ కళ సంతరించుకుంది. అమ్మవారికి ఆషాఢ సారె సమర్పించేందుకు ఊరూవాడా.. పిల్లా పాపలతో సహా కుటుంబాలు దుర్గమ్మ సన్నిధి ఇంద్రకీలాద్రికి తరలివస్తున్నాయి. ఉత్సవాలలో భాగంగా గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు పెద్ద ఎత్తున భక్త బృందాలు అమ్మవారికి సారెను సమర్పించాయి. కనకదుర్గమ్మను తమ ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావించి భక్తులు పసుపు, కుంకుమ, గాజులు, చీర, సారెలతో తరలివచ్చారు. అమ్మవారి దర్శనానంతరం మహా మండపం ఆరో అంతస్తులో ఉత్సవ మూర్తికి సారె సమర్పించి దీవెనలు అందుకున్నారు. గురువారం సుమారు 30కి పైగా బృందాలు, 9 వేలకు పైగా భక్తులు అమ్మవారికి సారె సమర్పించినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India — Relationship beyond banking
విజయవాడ బ్రాంచి, డి.నెం.27-21-39, మా నాన్న నిలయం, కాళేశ్వరరావు రోడ్డు, గవర్నర్‌పేట, విజయవాడ, యన్‌టిఆర్ జిల్లా, ఎపి-520002. ఫోన్: 0866-2573165

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత(లు) మరియు గ్యారంటారు(లు) లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ ఆఫ్ ఇండియా (హామీగల రుణదాత)కు తనఖా ఉంచిన/ చార్జ్ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారిచే భౌతిక స్వాధీనత చేపట్టినందున **రుణగ్రహీతలు: శ్రీమతి నరం మాధురి నుండి బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ శాఖ వారికి బాకీ ఉన్న రూ.28,66,526.60 (అక్షరాల ఇరవై ఎనిమిది లక్షల అరవై ఆరు వేల ఐదు వందల ఇరవై ఆరు రూపాయలు మరియు అరవై పైసలు మాత్రమే)** మరియు 30.12.2024 తేదీనుండి నెలవారీ మిగులుతో వర్తించు వడ్డీ మరియు ఖర్చులు, ఛార్జీలు రాబట్టుకొనుట కొరకు 25.08.2026న "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే" మరియు "అక్కడ ఏది ఉంటే అలాగే" ప్రాతిపదికన విక్రయించబడును. రిజర్వు ధర, ఇఎండి మొత్తం మరియు ఆస్తి వివరాలు దిగువ పేర్కొనబడినవి.

స్థిరాస్తి వివరణ

కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, పెదపులిపాక గ్రామ పంచాయతీ లిమిట్స్, పెదపులిపాక గ్రామం, పెనమలూరు మండలం, ఆర్.ఎస్. నెం.176/3 లో గల "కావూరి రెసిడెన్సీ" రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం. SF-2 మరియు మొత్తం 260 చ.గ.ల స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగమైన 40 చ.గ.ల స్థలముతో సహా యావత్తు. భవనం యొక్క సరిహద్దులు: తూర్పు: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ఇతరుల ఆస్తి, పడమర: ఎమ్.ఆర్.ఎస్. ఆరిఫా గారి ఆస్తి, ఉత్తరం: శ్రీ జాస్తి శ్రీనివాసరావు గారి ఆస్తి. పైన పేర్కొన్న మొత్తం స్థలంలో "కావూరి రెసిడెన్సీ" పేరుతో ఉన్న గ్రూప్ హౌస్‌లోని రెండవ అంతస్తులో, డోర్ నెం.: 5-86 కలిగిన రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం. SF-2. ఇది తాడిగడప నుండి పెదపులిపాక మెయిన్ రోడ్డు వద్ద, పెదపులిపాక గ్రామ పంచాయతీ పరిధిలో ఉంది. ఇందులో 1200 చ.అ. ప్లింత్ ఏరియా + 70 చ.అ. కార్ పార్కింగ్ ఏరియాతో కలిపి మొత్తం 1270 చ.అ. విస్తీర్ణం కలిగిన రెండు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్ ఉంది. దీనికి మొత్తం 260 చ.గ.లలో 40 చ.గ.ల అవిభాజ్య వాటా ఉంది. ఫ్లాట్ యొక్క సరిహద్దులు: తూర్పు: శూన్యాకాశము, దక్షిణం: శూన్యాకాశము, పడమర: మెట్లు మరియు ఉమ్మడి వరండా, ఉత్తరం: శూన్యాకాశము, ఈ పై హద్దుల హద్దులలో అన్ని అనుబంధములు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్స్ మరియు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

రిజర్వుధర: రూ.24,23,000/- ఇఎండి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.2,42,300/-

ఇ-వేలం తేదీ & సమయం: 25-08-2026 న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు పైన ఉదహరించిన ఆస్తిపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు అయితే ఆసక్తిగల బిడ్డర్లు రుణభారాలు, ఆస్తి యొక్క టైటిల్ మరియు వాటిని పరిశీలించుట మరియు సంతృప్తి చెందుటకు సంబంధించి వారు స్వయంగా వ్యక్తిగతంగా విచారణ చేసుకోవలెను. వేలం ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం / బిడ్డింగ్ ద్వారా ఉండును వెబ్‌సైట్: https://baanknet.com ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ప్రక్రియ" ద్వారా మాత్రమే జరుగును. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల కొరకు https://www.bankofindia.co.in/tenders లో ఇవ్వబడిన లింక్‌ను దయచేసి పరిశీలించగలరు మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు దిగువ సంతకందారుని ఫోన్ నెం. 0866-2573165 మరియు శ్రీ కృష్ణకుమారి, చీఫ్ మేనేజర్, విజయవాడ బ్రాంచి వారిని వారి మొబైల్: 8500324789 ను సంప్రదించవచ్చును. ఇ-వేలం తేది & సమయం: 25.08.2026న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు. (ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో). వేలంలో గెలిచిన బిడ్డర్, SRO మార్గదర్శకాల ప్రకారం వర్తించే TDS చెల్లించడానికి కట్టుబడి ఉండాలి.

రుణగ్రహీతలు/ గ్యారంటార్లకు అమ్మకం ప్రకటన

ప్రియమైన అయ్యా/ అమ్మా,

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులో ఏర్పరచిన రూల్స్ క్రింద ఇట్టి అమ్మకం నోటీసు జారీచేయుటకు మరియు అమ్మకం యొక్క అన్ని అధికారాలు ఉపయోగించుటకు బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుకు అన్ని హక్కులు కలవు. పైన పేర్కొనబడిన బ్యాంకు ద్వారా మంజూరు చేయబడిన అడ్వాన్సులకు సంబంధించి చెల్లించవలసిన బాకీలు మరియు నెలసరి మిగులుతో వడ్డీ, ఖర్చులు మరియు చార్జీలు మొదలగువాటిని చెల్లించడంలో మీరు విఫలమైనారు. కావున, 60 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా సెక్షన్ 13(2) క్రింద మీకు బ్యాంకు వారు 30.01.2025 తేదీన డిమాండు నోటీసు జారీ చేసారు. 60 రోజులు గడిచిన తర్వాత కూడా మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైనారు. కావున, గృహ రుణానికి సంబంధించి సెక్షన్ 13(4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, పైన పేర్కొన్న షెడ్యూల్‌లో మరింత వివరంగా వర్ణించబడిన సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి 02.05.2025 న సింబాలిక్ స్వాధీనం చేసుకున్నారు మరియు 01.10.2025న భౌతిక స్వాధీనం తీసుకున్నారు. ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీలోపు పైన పేర్కొనబడిన విధంగా వాటిని చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరడం జరుగుచున్నది. విఫలమైన యెడల ఆస్తి విక్రయించబడును మరియు ఒకవేళ ఏదేని బ్యాలెన్స్ ఉంటే వడ్డీ మరియు ఖర్చుతో మీ నుండి రాబట్టుకోవడం జరుగుతుంది. డిమాండు నోటీసుకు స్వాధీనత చేపట్టుటకు, వాల్యూయేషన్ మరియు ఆస్తుల అమ్మకం మొదలగు వాటికి సంబంధించిన అన్ని ఖర్చులను దిగువ సంతకందారుచే రాబట్టబడే అమ్మకం ప్రొసీడింగ్స్ నుండి ముందుగా తగ్గించడం జరుగుతుంది మరియు అమ్మకం ప్రొసీడ్స్ యొక్క బ్యాలెన్స్‌ను పైన పేర్కొనబడిన విధంగా మీ బాకీల నిమిత్తం సర్దుబాటు చేయడం జరుగుతుందని దయచేసి గమనించగలరు. బయానా సొమ్ము ధరావతు సహా నియమనిబంధనల ప్రకారం నిర్వహించబడే వేలంలో పాల్గొనుటకు మీకు స్వేచ్ఛ కలదు.

తేది: 23.07.2026, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి ఉద్యోగ అవకాశాలు — ప్రతి మంగళ, శుక్రవారములలో

ANDHRA LOYOLA COLLEGE
(AUTONOMOUS):: VIJAYAWADA - 520008
Ph: 0866-2476082

WANTED

Faculty required for ENGLISH, HINDI, PHYSICS, BOTANY and COMPUTER SCIENCE.
Eligibility: 55% in relevant PG Programme
Note: Persons with NET/SET/Ph.D with Teaching Experience and engaged in Research Projects and Proficiency in English with Computer knowledge will be preferred.
Relevant Application could be downloaded from Andhra Loyola College Website www.andhraloyolacollege.ac.in and the filled in Application along with the scanned copies of all the required Certificates could be forwarded to correspondentalc@gmail.com latest by 30th July 2026.

Date:24.07.2026 CORRESPONDENT

సాక్షి క్లాసిఫైడ్స్

Education
■ శ్రీనివాస టిప్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

Real Estate
■ 5,500/- to 12,999/- బందర్ రోడ్‌లో CRDA గేటెడ్ కమ్యూనిటీ, 90% లోన్ కంకిపాడు, వుయ్యూరు, పామర్రులో 2, 3 BHK విల్లాస్, పొలాలు కలవు. ✆ 93985 76997

PLOT FOR SALE
■ 6 గ్రా.. గోల్డ్ ఫ్రీ & సం..కి 10 వేలు కౌలు - 10 సం..లు ఇళ్లకు, ఇండస్ట్రీస్‌కు దగ్గర, నంది గామ దగ్గరలో 11 సెంట్లలో 50 టేకు మొక్కలు - 13 లక్షల 50 వేలు. Ph: 88018 03689

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Services

GOLD FINANCE
■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 81422 92071
■ బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 83338 33368

PEST CONTROL
■ వాసనలేని మరకలు పడని ISI కెమికల్స్ 5 సం. వ్యారంటీతో చెదలు (బొద్దింకలు, నల్లులు, బల్లులు) నివారించే సంస్థ. హిందూస్థాన్ పెస్ట్ కంట్రోల్. Ph: 7981533849, 9059989604

Wanted
■ Wanted Experienced Social Teacher and Study Hour Teachers for Higher Classes to Work in Gayatri Vidyalayam, Payakapuram, VJA. Contact : 83091 22705
■ గురుకుల్ CA కాలేజ్ వారికి విద్యారంగంలో అనుభవం గల క్లాస్ ఇంఛార్జిస్ (M) కావలెను. లబ్బీపేట, VJA. ✆ 99499 30394

■ Lady Tutors Needed for a school in Poranki, Vijayawada. Timings : 4:30 PM to 6:30 PM. Salary: Rs.5,000/- per month, Qualification: AnyDegree. ✆ 79934 63046
■ నిడమానూరు, పాతపాడు, సూరంపల్లి, నున్న & మంగళగిరిలలో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. డ్యూటీ: 8 గం. జీతం:12000 - 14000. ✆ 73860 12524, 99598 97517.
■ ఈవెంట్స్‌లలో వర్క్ చేయుటకు లేడీ మేనేజర్స్, సూపర్‌వైజర్స్ అర్జెంట్‌గా కావలెను. జీ॥ 25k - 30k + రూ, భో, ఫ్రీ. వ. 18-39 సం॥, వాట్సాప్ నెం. 86881 98487
■ Kotak Mahindra Bank నందు పనిచేయుటకు Rtd, VRS, టీచర్స్, గృహిణులు కావలెను. అర్హత: SSC to PG. ✆ 83175 95259
■ ప్రముఖ బ్యాంకుల నందు కాంట్రాక్ట్ పద్ధతిలో చేయడానికి కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను వయస్సు: 18-43 సం॥ వాట్సాప్ ✆ 86881 98487
■ బందరు పరిసర ప్రాంతాల్లో 12 గంటలు డ్యూటీ చేయుటకు అనుభవం గల లేడీ మరియు జెంట్స్ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. సంప్ర: ✆ 98667 93288
■ విజయవాడ సిటీలో బందర్‌రోడ్డు & ఏలూరు రోడ్డు & ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం. సంప్ర॥ 93478 62755, 70328 58558
■ ఒమేగా హాస్పిటల్‌లో వృద్ధులను పేషెంట్లను, పిల్లలను చూసుటకు ఇంటి వంట పనికి వర్కర్స్ /నర్సులు కావలెను.ఫ్రీ వసతి, భోజనం, జీతం 20K. Ph: 8977639662, 8977639663.
■ ప్రముఖ సెక్యూరిటీ ఏజెన్సీ విజయవాడ కొరకు అనుభవం గల సెక్యూరిటీ ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. మంచి జీతం. Ph : 9390953943, 8374772074.

9010210386 | 9010201611 | 9505507329 | 9010577706 | 9010210382
రూ.600/- | రూ.125/- + 5% GST